భ్రమరాంబా దేవికి ఎమ్మెల్యే పూజలు



శ్రీశైలంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, తదితరులు

కూకట్‌పల్లి: ఇటీవల జరిగిన ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం సాధించిన సందర్భంగా శ్రీశైలం మల్లిఖార్జున స్వామిని దర్శించుకున్న కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, పలువురు కార్పొరేటర్‌లు బుధవారం శ్రీ భ్రమరాంబాదేవి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాబూరావు, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సౌత్‌జోన్ టెన్నిస్ జట్టు ఎంపిక



ఎంపికైన సౌత్ జోన్ టెన్నిస్ క్రీడాకారులు

బాలానగర్: జేఎన్‌టీయూ యూనివర్సిటీలో బుధవారం సౌత్ జోన్ టెన్నిస్ జట్టును ఎంపిక చేశారు. వర్సిటీ క్రీడా ప్రాంగణంలో స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ డాక్టర్ ఎస్ఎస్ దిలీప్ ఆధ్వర్యంలో క్రీడారుల ఎంపిక నిర్వహించారు. జేఎన్‌టీయూ వర్సిటీ విద్యార్థులతో పాటు అనుబంధ కళాశాల క్రీడాకారులను ఎంపిక చేశారు. వీరు డిసెంబర్ 27 నుంచి కృష్ణా యూనివర్సిటీలో జరగనున్న పోటీల్లో పాల్గొనున్నట్లు తెలిపారు.

జేఎన్‌టీయూ విద్యార్థులకు బంగారు పతకాలు

బాలానగర్: జేఎన్‌టీయూలో జనవరి నెలలో నిర్వహించనున్న కాన్వొకేషన్ సందర్భంగా యూనివర్సిటీ అధికారులు జేఎన్‌టీయూ విద్యార్థుల గోల్డ్ మెడలిస్ట్‌ల జాబితాను బుధవారం విడుదల చేశారు. సివిల్ ఇంజినీరింగ్ విభాగంలో చిలుమల చరిష్మా 9.34, ఈఈఈ విభాగంలో షేక్ సునేహ 9.22, మెకానికల్ విభాగంలో రేఖపల్లి గౌరీ ప్రసన్న 9.58, ఈసీఈ విభాగంలో మోతుకూరి శివశ్రీ 9.28, మెటలర్జికల్ విభాగంలో సాయి వెంకట ఫణి 8.64, కంప్యూటర్ సైన్స్ విభాగంలో పోలిశెట్టి భార్గవి 9.38, కెమికల్ ఇంజినీరింగ్ విభాగంలో కంచిబొట్ల లహరి మీనాక్షి 8.77 జీపీఏతో గోల్డ్ మెడల్స్ సాధించారు.

శేరిలింగంపల్లి తహసీల్దార్ బదిలీ

శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లి మండల తహసీల్దార్ శ్రీనివాసరావు బదిలీ అయ్యారు. ఆయనకు ఎలాంటి పోస్టింగ్ ఇవ్వకుండా ప్రభుత్వానికి రిపోర్టు చేయాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేయడం గమనార్హం. రాజేంద్రనగర్ ఆర్డీఓ మల్లయ్యకు శేరిలింగంపల్లి మండల తహసీల్దార్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు.

సీఎం క్యాంప్ ఆఫీస్‌కు స్థలాల పరిశీలన..

రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశాలతో శేరిలింగంపల్లి పరిధిలో సీఎం క్యాంప్ ఆఫీస్‌కు అవసరమైన స్థలాలను ఉన్నతాధికారులు పరిశీలిస్తున్నారు. ఇప్పటికే శేరిలింగంపల్లి మండల పరిధిలోని రాయదుర్గం, ఖాజాగూడ, గచ్చిబౌలిలోని ప్రభుత్వ స్థలాల వివరాలను అందజేసినట్లు తెలుస్తోంది. వాటిని ఇప్పటికే పలు ప్రభుత్వ సంస్థలకు కేటాయించినప్పటికీ అవసరమైతే వాటిని కూడ వినియోగించుకోవచ్చనే ఆలోచనతో వాటి వివరాలను మండల అధికారులు అందించినట్లు సమాచారం.

ట్రాఫిక్‌పై అవగాహన ర్యాలీ

శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లి నల్లగండ్లలో శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు ట్రాఫిక్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే రోడ్డు ప్రయాణంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ట్రాఫిక్ విభాగం ఏర్పాటు చేసి సిగ్నల్స్, నిబంధనలు పాటిస్తే భద్రంగా ఇంటికి చేరుకోవచ్చన్నారు. టూ వీలర్‌పై ప్రయాణం చేసేటప్పుడు హెల్మెట్, కారులో ప్రయాణించేటప్పుడు సీటుబెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలన్నారు. ట్రాఫిక్ ఎస్సై, బీఆర్ఎస్ నాయకులు వీరేశంగౌడ్, రాంచందర్, స్కూల్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ యోగా పోటీలకు విద్యార్థుల ఎంపిక

హఫీజ్‌పేట్ : ఈనెల 18 నుంచి 21 వరకు జరిగే అంతర్జాతీయ యోగా పోటీల్లో మహిళా దక్షత సమితి విద్యాసంస్థలోని సుమన్ జూనియర్ కళాశాల మొదటి సంవత్సరం విద్యార్థులు నిహారిక, నిఖిత, స్పందనలు పాల్గొననున్నట్లు మహిళా దక్షత సమితి అధ్యక్షురాలు సరోజ్ బజాజ్ పేర్కొన్నారు. బుధవారం ఆమె సుమన్ కళాశాలలో ఓ ప్రకటనలో మాట్లాడారు. ఇటీవల మిర్యాలగూడలో జరిగిన రాష్ట్ర స్థాయిలో జరిగిన యోగా పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి అంతర్జాతీయ యోగా పోటీలకు ఎంపికయ్యారన్నారు. 18 నుంచి 21 వరకు కలకత్తాలో ఈ పోటీలు జరగనున్నాయన్నారు. విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు ఏర్పాటు చేస్తామన్నారు. విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్ రమకుమారి, సుశీల పాటిల్ సిబ్బంది వారికి అభినందనలు తెలిపారు.

'ఆవిష్కార్' మా కీలకమైన కార్యక్రమం

ట్రిపుల్‌ఐటీ సీఓఓ ప్రొఫెసర్ రమేష్ లోగనాథన్



రాయదుర్గం: ట్రిపుల్‌ఐటీ హైదరాబాద్‌లోని సెంటర్ ఫర్ ఇన్నొవేషన్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ (సీఐఈ)లో మా కీలకమైన ప్రోగ్రామ్‌గా 'ఆవిష్కార్' గుర్తింపు పొందిందని ట్రిపుల్ ఐటీ హైదరాబాద్ సీఐఈ సీఓఓ ప్రొఫెసర్ రమేష్ లోగనాథన్ పేర్కొన్నారు. ట్రిపుల్‌ఐటీ హైదరాబాద్‌లో నిర్వహించిన ఆవిష్కార్ కార్యక్రమం గురించి ఆయన బుధవారం వివరించారు. ఈ కార్యక్రమం మార్కెట్ వైపు ఆదాయాన్ని పొందేందుకు సిద్ధంగా ఉన్న డీప్‌టెక్ స్టార్టప్‌లకు సహాయపడుతుందన్నారు. రెండ్రోజులుగా సీఐఈ సలహాదారులు, పరిశ్రమకు చెందిన నిపుణుల బృందంతో యాక్సిలరేటర్ కిక్‌ఆఫ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. 150 స్టార్టప్‌ల మొక్క అధిక అప్లికేషన్ పూల్ నుంచి ఎంపిక కమిటీ ప్రోగ్రామ్ కోసం 31 స్టార్టప్‌లను షార్ట్‌లిస్ట్ చేశారు. అందులో 17 స్టార్టప్‌లకు 53 శాతం సీడ్ లీడింగ్ ఫండ్‌ను పెంచుతున్నాయి. షార్ట్ లిస్ట్ చేయబడిన స్టార్టప్‌లు డీప్‌టెక్, మెడ్‌టెక్, మీడియాటెక్, మొబిలిటీ డొమైన్‌ల నుంచి వచ్చాయి. ఆవిష్కార్ యాక్సిలరేటర్‌లో భాగంగా ఎంచుకున్న స్టార్టప్‌లు రూ.40 లక్షల సీడ్‌ఫండ్‌తోపాటు వివరణాత్మక 6 నెలల ప్లాన్‌ను అందుకుంటాయన్నారు.

పొంచి ఉన్న ప్రమాదం !

- పీజేఆర్ స్టేడియం రోడ్డులో విద్యుత్ వైర్లకు చెట్ల తీగలు
- ప్రమాదం అంచుల్లో వాహనదారులు, పాదచారులు
- పట్టించుకోని సంబంధిత అధికారులు

హఫీజ్‌పేట్: చందానగర్ డివిజన్ పరిధిలోని పీజేఆర్ స్టేడియం రోడ్డులో ఉన్న విద్యుత్ స్తంభాలు, చెట్లు వాటి కొమ్మలతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయభ్రాంతులకు గురౌతున్నారు. విద్యుత్ శాఖ అధికారులు చెట్ల కొమ్మలు తీగలకు అడ్డువస్తున్నాయని విద్యుత్ అంతరాయం కలిగించి చెట్ల కొమ్మలు తొలగిస్తున్నారు.ఈ సమస్య తాత్కాలికంగా చేస్తున్నారే తప్పా.. శాశ్వత పరిష్కారం చేయడం లేదని స్థానికుల ఆరోపిస్తున్నారు. సంబంధిత విద్యుత్ అధికారికి విన్నవించిన పట్టించుకోవడం లేదని కాలనీవాసులు వాపోతున్నారు. పీజేఆర్ స్టేడియం నుంచి చందానగర్ ప్రధాన రోడ్డులో విద్యుత్ తీగలు చాలా ప్రమాదకరంగా చెట్ల మధ్యల నుంచి వెళ్లాయి. నిత్యం ఎదో ఒక రూపంగా ఆ రోడ్డులో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు చెట్ల మధ్యల నుంచి వెళ్తున్న విద్యుత్ తీగలకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు.



చందానగర్ పీజేఆర్ స్టేడియం వద్ద తీగలు అల్లుకున్న దృశ్యం

- పీజేఆర్ స్టేడియం ముందు రోడ్డుకు ఇరువైపుల చెట్ల మధ్యలో నుంచి వెళ్తున్న విద్యుత్ తీగలను తొలగించి విద్యుత్ కేబుల్ వైర్లు ఏర్పాటు చేయాలి.
- చందానగర్ నుంచి గచ్చిబౌలికి వెళ్లే ఐటీ, ఇతర సంస్థ ఉద్యోగస్తులు ఈ రోడ్డు మార్గం నుంచే వెళ్తంటారు. కానీ ఈ తీగల విద్యుత్ వల్ల భయభ్రాంతులకు గురవుతున్నారు.
- ఓ వైపు రోడ్డు చిన్నదిగా ఉండటం, మరో వైపు చెట్లు ఉండటంతో ఇరుకుగా మారి ట్రాఫిక్ సమస్య తలెత్తుతుంది.
- చెట్ల కొమ్మల మధ్యలో నుంచి వెళ్తున్న విద్యుత్ తీగలకు చెట్ల తీగలు వచ్చి చుట్టుకొని విద్యుత్ సమస్యకు తలెత్తుంది.
- విద్యుత్ స్తంభాలకు కేబుల్ వైర్లు ఇష్టానుసారంగా ఏర్పాటు చేయడంతో వర్షాకాలం గృహాలలో విద్యుత్ సమస్య తీవ్రంగా అంతరాయం ఏర్పడుతుంది.
- కంచెలేని ట్రాన్స్‌ఫార్మర్ వల్ల కాలనీవాసులకు ప్రమాదాలకు దారి తీస్తుంది. అంతర్గత రోడ్డు మధ్యలో ఓ వైపు విద్యుత్, చెట్ల తీగలు అల్లుకోవడంతో విద్యుత్ తీగలు, స్తంభం కనబడకుండా పోతున్నాయి.
- వర్షాకాలంలో విద్యుత్ తీగల వల్ల ద్విచక్ర, ఆటోలకు తీవ్ర ప్రమాదాల భారిన పడుతున్నారు.
- విద్యుత్ సమస్య తలెత్తితే సమస్యను చెప్పుకోవడానికి సంబంధిత విద్యుత్ అధికారి స్పందించడం లేదని స్థానికులు వాపోతున్నారు.
- కేబుల్ వైర్లు స్తంభాలకు ఉండటంతో పాదాచారులకు వాటికి తగిలి కిందపడి గాయాలపాలవుతున్నారు. చెట్ల తీగల సమస్యను విద్యుత్ ఉన్నాధికారుల దృష్టికి వెళ్తామన్నారు.



ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్



విద్యుత్ స్తంభానికి కేబుల్ వైర్లు ఇలా..

విద్యుత్ కేబుల్ వైర్లు ఏర్పాటు చేయాలి...



చందానగర్ పీజేఆర్ స్టేడియం ముందు ఇరువైపుల విద్యుత్ స్తంభాలకు కేబుల్ వైర్లు వేస్తే చెట్లు, విద్యుత్ స్తంభాల వల్ల ప్రమాదాలకు దూరంగా ఉండొచ్చు. కంచెలేని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు కంచె ఏర్పాటు చేయడంతో పాటు సంబంధిత అధికారి వెంటనే స్పందించాలి. లేదంటే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తాం.

– సలీం, శాంతినగర్

రాత్రి సమయాల్లో భయపడుతున్నా..



చందానగర్ నుంచి గచ్చిబౌలి వైపు వెళ్లాలంటే చెట్ల మధ్యలో వెళ్లిన విద్యుత్‌వైర్ల వల్ల తీవ్ర భయభ్రాంతులకు గురౌతున్నాం. ఇప్పటి వరకు చాలామంది వాహనదారులు ప్రమాదాల భారిన పడుతున్నారు. చందానగర్‌లోని అంతర్గత రోడ్లు చాలా ఇబ్బందికరంగా ఉన్నాయి. ఇప్పటికై నా సంబంధిత అధికారులు స్పందించాలి.

– పవన్, చందానగర్

ప్రభుత్వ స్థలాలను పరిరక్షించండి



అడిషనల్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న సీపీఐ నాయకులు

కుత్బుల్లాపూర్: కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని సీపీఐ నేతలు అన్నారు. ఈ మేరకు బుధవారం సీపీఐ ఆధ్వర్యంలో జిల్లా అడిషనల్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మాట్లాడుతూ గాజులరామరంలోని స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ సర్వే నెంబర్ 326, 307లో దేవేందర్ నగర్, మిథిలా నగర్,బాలయ్య బస్తి, రావినారాయణ రెడ్డి నగర్ తదితర ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురయ్యాయన్నారు. సర్వే నెంబర్ 12 లో అప్పటి కలెక్టర్ ఎంవీ రెడ్డి హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారని, సదరు స్థలాన్ని కూడా అక్రమార్కులు కబ్జా చేశారన్నారు. జగద్గిరిగుట్ట సర్వే నెంబరు 348/1 లో దేవాదాయ భూమి, రాజీవ్ గృహకల్ప స్థలం, నిజాంపేట్ సర్వే నెంబర్లు 344, 87 లలో ప్రైవేట్ సర్వే నెంబర్ల పేరుతో కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. అధికారులు ఈ విషయమై స్పందించకపోతే ప్రజాభవన్‌లో జరిగే ప్రజాదర్బార్‌లో నేరుగా ముఖ్యమంత్రిని కలిసి ఫిర్యాదు చేస్తామన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి ఉమా మహేష్, బాచుపల్లి కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు హరినాథ్ రావు, మండల కోశాధికారి సదానంద, ఏఐటీయూసీ కార్యదర్శి శ్రీనివాస్, స్థానిక నాయకులు కె.మహేష్, కె.నాగేశ్వర్ పాల్గొన్నారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు





ఆల్విన్‌కాలనీ: వివేకానందనగర్‌లోని న్యూ ఎరా పాఠశాలలో పాఠశాల వ్యవస్థాపకురాలు దివంగత శివకుమారి జయంతి సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వేణు గోపాల రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులను గౌరవించడం, వారి మాటలకు విలువ ఇవ్వటం నేర్చుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీటి పైప్‌లైన్లకు మరమ్మతులు

సాక్షి ఎఫెక్ట్..

ఆల్విన్‌కాలనీ: అధికారుల నిర్లక్ష్యం కారణంగా తాగునీరు వృథాగా ఏరులై పారుతోందని, పైపులైన్ లీకేజీల కారణంగా కలుషిత జలాలు సరఫరా అవుతున్నాయని బుధవారం 'సాక్షి'లో కలుషితమవుతున్న తాగునీరు అనే శీర్షకన ప్రచురితమైన కథనంపై కూకట్‌పల్లి జలమండలి అధికారులు స్పందించారు. కూకట్‌పల్లి, ప్రగతినగర్, ఆల్విన్‌కాలనీ, రిక్షాపుల్లర్స్ కాలనీ, రామకృష్ణ నగర్‌లలో పైపులైన్లను పరిశీలించి మరమ్మతులు చేశారు. ప్రగతినగర్‌లో పైపులైన్లకు మరమ్మతులు చేసి నూతన పైపులు ఏర్పాటు చేశారు. దీంతో స్థానికులు 'సాక్షి'కి కృతజ్ఞతలు తెలిపారు.



ప్రగతినగర్‌లో మంచి నీటి పైపులకు మరమ్మతులు చేస్తున్న దృశ్యం

శ్రీరంగం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం



ఉపాధ్యాయులకు వేతనాలు అందజేస్తున్న దృశ్యం

కూకట్‌పల్లి: శ్రీ రంగం ఫౌండేషన్ ఆధ్వర్యంలో కేపీహెచ్‌బీ కాలనీలోని భువన విజయం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఆర్థికసాయం అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మీనా రాజకుమారి ప్రభుత్వ పాఠశాలకు చెందిన ఇద్దరు ఉపాధ్యాయులు, మరో వ్యక్తికి వేతనాలు ఇవ్వాలని సత్యం శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా. సత్యం శ్రీరంగం కోరిన నేపథ్యంలో ఆయన ప్రతి నెలా సత్యం శ్రీరంగం ఫౌండేషన్ నుంచి వారికి వేతనాలు అందజేస్తున్నారు. బుధవారం నవంబర్ నెలకు సంబంధించిన వేతనాన్ని సిబ్బందికి అందజేశారు.

ఎమ్మెల్యే గాంధీకి సత్కారం

గచ్చిబౌలి: శేరిలింగంపల్లి మూడోసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన ఆరెకపూడిగాంధీని సగర సంఘం శేరిలింగంపల్లి, హఫీజ్‌పేట్ నాయకులతో రాష్ట్ర కమిటీ ప్రతినిధులు కలిశారు. ఈ సందర్భంగా ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా సగర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పర శేఖర్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనపై విశ్వాసం ఉంచి మూడోసారి భారీ మెజార్టీతో గెలిపించారన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయనని ఆయన స్పష్టం చేశారు. సగర సంఘం కూడా సంపూర్ణ మద్దతు ఇచ్చిందన్నారు. సగర సంఘం శేరిలింగంపల్లి, హఫీజ్‌పేట్ ప్రతినిధులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేను సత్కరిస్తున్న సగర సంఘం నాయకులు

శుభాకాంక్షలు



మూసాపేట: కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎండి మోయిజ్ బుధవారం ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఆరోగ్యశాఖ మంత్రికి శుభాకాంక్షలు



కూకట్‌పల్లి: రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రిగా ఎన్నికై న ఆందోల్ ఎమ్మెల్యే దామోదర రాజనర్సింహను రాష్ట్ర చలన చిత్ర వాణిజ్య మండలి కార్యవర్గ సభ్యుడు గొట్టిముక్కల పాండురంగారావు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

ధర్మపురి క్షేత్ర వార్షికోత్సవాలు ప్రారంభం



మియాపూర్: మియాపూర్‌లోని ధర్మపురి క్షేత్రంలో 37వ వార్షిక మహోత్సవాలు బుధవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ వార్షికోత్సవాలు 15వ తేదీ వరకు మూడ్రోజుల పాటు జరగనున్నాయన్నారు. తొలిరోజు స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతిపూజ, పుణ్యాహవాచనం, ధ్వజారోహణం, అభిషేకం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. వాహిని ప్రభాత, గురుకుల విద్యార్థుల బృందంచే నిర్వహించి వేదపఠనం, యోగాసనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. చుట్టుప్రక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు.



ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

ఎన్నికల హామీలను అమలు చేస్తాం



కాంగ్రెస్ పథకాలపై అవగాహన కల్పిస్తున్న జగదీశ్వర్ గౌడ్

ఆల్విన్‌కాలనీ: ప్రజలకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను తప్పనిసరిగా అమలు చేస్తామని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. బుధవారం నియోజకవర్గంలోని వివేకానంద నగర్, భాగ్యనగర్, కూకట్‌పల్లి బస్‌స్టాపుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నారన్నారు. ఇప్పటికే రెండు పథకాలు అమలు చేశారని, త్వరలోనే మిగిలిన పథకాలనే కాకుండా మరిన్ని పథకాలను ప్రవేశపెడతారన్నారు. పేదలకు అండా దండా కాంగ్రెస్ పార్టీ అని కొనియాడారు. మహిళలు ఉచిత బస్సు ప్రయాణాన్ని వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ భానుప్రసాద్, నాయకులు కపిల్ రాజు, బసంత్ రాజు, సంగమేష్, గోపాల్, అరుణ దేవి, వెంకన్న, నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తడి, పొడి చెత్త వేరు చేయాలి



పారిశుద్ధ్య పనులను పర్యవేక్షిస్తున్న దొడ్ల రామకృష్ణగౌడ్

ఆల్విన్‌కాలనీ: కాలనీవాసులు తడి, పొడి చెత్తను వేరు చేసి ఆటో కార్మికులకు అందజేయాలని దొడ్ల రామకృష్ణ గౌడ్ అన్నారు. బుధవారం ఆయన ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్‌నగర్ చౌరస్తాలో పేరుకుపోయిన చెత్తను తొలగింపచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాలనీలో చెత్తాచెదారం వేయకుండా అవగాహన కల్పించే బాధ్యతను బస్తీ కమిటీ వారు తీసుకోవాలన్నారు. ఇళ్లతో పాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకుంటే రోగాల భారిన పడకుండా ఉంటారని, చెత్తను వీధుల్లో, కాలువల్లో కాకుండా తడి, పొడి చెత్త వేరు చేసి చెత్త సేకరించే ఆటోలకు అందజేయాలన్నారు. ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ సహకారంతో ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ ఆల్విన్‌కాలనీ డివిజన్ అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో మల్లేష్, ఫారూఖ్, నాగరాజు, ఖలీమ్ తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు చేయూత

హఫీజ్‌పేట్: నిరు పేద విద్యార్థులకు అశ్విని గ్రూప్ సంస్థ అండగా నిలిచింది. బుధవారం చందానగర్‌లోని సరస్వతి విద్యా మందిర్‌లో సింగల్ పేరెంట్ కలిగిన నిరుపేద విద్యార్థులకు స్కూల్ ఫీజుల వితరణ కార్యక్రమం నిర్వహించారు. పాఠశాలలోని తండ్రిలేని నిరుపేదల విద్యార్థుల ఫీజుల కోసం అశ్వనిగ్రూప్ సంస్థల చైర్మన్ అశ్విని సుబ్బారావు రూ.1.50 లక్షలను విరాళం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్తులో దేశం గర్వించే వ్యక్తులుగా మెలగాలని వివరించారు. ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద హాజరై విద్యార్థులకు ఉపాధ్యాయులకు దిశా నిర్దేశం చేశారు. విద్యార్థి దశలోనే దేశ అభ్యున్నతి కోసం కృషి చేయాలన్నారు. అనంతరం అశ్విని సుబ్బారావు, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద, హనుమంతరావులను సన్మానించారు. కూకట్‌పల్లి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సీహెచ్.హనుమంతరావు, పాఠశాల అధ్యక్షులు మూగల ప్రతాపరెడ్డి, కార్యదర్శి రఘునందన్‌రెడ్డి, సహకార్యదర్శి రామచంద్రారెడ్డి, ట్రెజరర్ నాగభూషణరావు, సభ్యులు గాలిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు, ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులే గెలిపించాయి

జీడిమెట్ల: కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద చేపట్టిన అభివృద్ధి పనుల కారణంగానే ఆయన రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో హ్యాట్రిక్ విజయం సాధించారని సుభాష్‌నగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు పోలే శ్రీకాంత్ అన్నారు. బుధవారం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సుభాష్‌నగర్‌లో ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధిపై తనకు అవగాహన ఉందన్నారు. ప్రజలు తనపై నమ్మకంతోనే భారీ మెజార్టీతో గెలిపించారన్నారు. నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతానన్నారు. గంపలబస్తీ అధ్యక్షుడు షేక్ ఇస్మాయిల్, నదీమ్, రషీద్, ఇస్మాయిల్, రఫిక్‌ఘోష్, ఇషాక్, ఫహీం, సిరాజ్, కలీం, వసీం పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప పడిపూజ

కుత్బుల్లాపూర్: గాజుల్‌రామారం డివిజన్ బీరప్పనగర్‌లో బుధవారం శ్రీ కామరాతి సమేత బీరప్పస్వామి ఆలయంలో కవాడి చంద్రారెడ్డి, గోపాల్‌రెడ్డి గురుస్వామి, జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప మహాపడి పూజకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భిక్షను ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ అయ్యప్ప దీక్ష చేపట్టడం ఎంతో పుణ్యమని, స్వామి వారి కృపా కటాక్షాలు అందరిపై ఉండాలన్నారు.

**IN THE COURT OF THE HON'BLE II ADDL. FAMILY JUDGE
MEDCHAL -MALKAJGIRI DISTRICT, AT KUKATPALLY
F.C.O.P.No. 471 of 2022**

Between:
Smt. Kadiyam Nagalakshmi W/o. K. Srinivasa Rao, aged 40 years, Occ: House wife, R/o. Sathavahana Nagar, Kukatpally, Hyderabad ...Petitioner

AND

Kadiyam Srinivasa Rao S/o. K. Veerabhadra Rao, aged 44 years, Occ: Business, R/o. Flat No.101, Naresh Sai Avenue Apartment, Plot No.51 and 52, Near Old age Home, Balaji Hills, Nizampet, Hyderabad. ...Respondent

SUMMONS/NOTICE BY WAY OF SUBSTITUTE SERVICE

Take notice that the above petitioner has filed Family Court Original Petition for grant of divorce U/s. 13 (1a)(1b) of Hindu Marriage Act for grant of divorce and the Hon'ble Court was posted case for 31.01.2024 for the notice of respondent and appearance hereby required to attend Court on the said date either in person or through his Advocate failing which matter will be heard exparte.

Whereas the above-named petitioner filed a petition against respondent for grant of divorce U/s. 13 (1a)(1b) of Hindu Marriage Act. You are hereby required to appear in this Court on the 31st day of January 2024 at 10.30 AM this forenoon into the above proceedings and also notice that in the default of your appearance on the above said day the issue will be settle and that the petition heard and determined in your absence.

//BY ORDER OF THE COURT//
Sd/- M. SHANKAR RAO, ADVOCATE
Cell: 9951223336